


ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మంథని నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు,
కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు,
మహిళామణులకు, రైతులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దసరా మరియు
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ దుద్దిళ్ల శ్రీనుబాబు గారు
శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్
కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలు
మహాలక్ష్మి పథకం
రైతు భరోసా
గృహజ్యోతి
ఇందిరమ్మ ఇళ్ళు
యువ వికాసం
చేయూత
రూ. 30 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ చేశాం
బెల్లంకొండ కిష్టయ్య
పీసీసీ సభ్యులు, మంథని
కోట రాజబాబు
బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు
మహదేవపూర్
వేమునూరి ప్రభాకర్‌రెడ్డి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
కాటారం
ఎండీ అక్బర్‌ఖాన్
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
మహదేవపూర్
బడితెల రాజయ్య
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
మల్హర్
పి. సడవలి
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
మహాముత్తారం
గుండెబోయిన చిన్నన్న
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
పలిమెల
గౌ. శ్రీ. దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గారు
రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ
వ్యవహారాల శాఖా మంత్రివర్యులు
అయిత ప్రకాష్‌రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్,
కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,
జయశంకర్ భూపాలపల్లి
మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు

విజయదశమి శుభాకాంక్షలతో
నేడే చూడండి



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.15,6.15,9.15

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 7.30,11.15,2.30,6.15,9.45
తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.15,6.00,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
ప్రశాంత్ 70 - కూకట్‌పల్లి 7.45am
పంచ్‌వర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
విజేత 70ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

తమిళ్ వర్షన్

"DAAVUDI" SONG HAS BEEN ADDED IN THEATERS WATCH @ENJOY
విజయవంతమైన 3వ వారం
DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

శ్రీలక్ష్మి (ఇంద్ర నారాయణ) - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.15,10.00
శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.45,6.30,10.15

హిందీ వర్షన్

విజయదశమి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయదశమి శుభాకాంక్షలతో
రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారక్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శ్రీరాములు కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిగా జయంతి




జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన జయంతిని అభినందిస్తున్న అధికారులు, సిబ్బంది

హనుమకొండ సిటీ, అక్టోబరు 10 : హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారిగా జే.జయంతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా ఇన్‌చార్జి సంక్షేమ అధికారిగా పని చేసిన ఆమె పదోన్నతిపై హనుమకొండ జిల్లాకు వచ్చారు. ఆమెకు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలిపారు.

కొత్తగా నియమితులైన టీచర్లు నేడు రిపోర్టు చేయాలి

వరంగల్ ఎడ్యుకేషన్, అక్టోబరు 10 : డీఎస్సీ-2024 ద్వారా కొత్తగా ఎంపికై నియామక పత్రాలు పొందిన ఉపాధ్యాయులంతా హనుమకొండ జిల్లా డీఈవో కార్యాలయంలో శుక్రవారం రిపోర్టు చేయాల్సిందిగా డీఈవో డి. వాసంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా నియామక పత్రాలు పొందిన 169 మంది ఉపాధ్యాయులు డీఈవో కార్యాలయంలో విధిగా రిపోర్టు చేయాల్సిందిగా ఆమె సూచించారు.

విజయదశమి శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



తెలుగు వర్షన్

హిందీ వర్షన్
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.00,6.00



AMB CINEMAS GACHHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX
CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | IRRAM MANZIL | NEXT GALLERIA MALL - PANJAGUTTA | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | ATRIUM MALL - GACHIBOWLI | ASHOKA ONE MALL - KUKATPALLY | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA
Cinépolis LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN BALANAGAR
ASIAN M CUBE MALL - ATTAPUR
GACHHIBOWLI | AMEERPET
MOVIEMAX AMR MALL MOULALI
MOVIETIME CINEMAS SKY MALL - SANATHNAGAR
GPR - KUKATPALLY
APRNA CINEMA - NALLAGANDLA
TIVOLI SECUNDERABAD
AAA CINEMAS AMEERPET
SRISAIRAJA 70MM - MUSHEERABAD

GLOBAL CINEMAS RELEASE

సంబురం 'సద్దుల' పర్వం



హనుమకొండ పద్మాక్షి గుడి వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు





చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి



హనుమకొండ పద్మాక్షి గుండంలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం



బతుకమ్మ పేరుస్తున్న ఎంపీ కావ్య



బతుకమ్మ పేరుస్తున్న ఎర్రబెల్లి స్వర్ణ





ఏ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00am	వెక్లెస్ సత్య - కవాడిగూడ 4.40pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10pm	INOX ఆటోలా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.20pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.30pm	మంత్రామాల్ - అత్తాపూర్ 4.25pm
PVR గలేరియా - పంజాగుట్ట 1.45,4.10	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 4.40pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.05pm	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 12.30pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.35pm	ఎంజిఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.00pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.30pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 1.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 7.40pm

విజయవంతమైన 2వ వారం



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.35pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనగూడ 4.10pm
INOX వెక్లెస్ సత్య - కవాడిగూడ 4.10pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
GLOBAL CINEMAS RELEASE

2ND BLOCK BUSTER WEEK



PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 10.35am	మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.10pm
INOX జిఎస్‌ఎమ్ - మదీనాగూడ 4.35pm	మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20am
INOX వెక్లెస్ సత్య - కావాడిగూడ 9.45pm	టివోలి - సికింద్రాబాద్ 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.25pm
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ఏసియన్ - వరంగల్	GHR కాంప్లెక్స్ - కోదాడ	దుర్గ క.మం - జగిత్యాల	శ్రీదేవి 70 - కొత్తకోట
శ్రీదేవి - హన్మకొండ	పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	సాయికృష్ణ - మెట్‌పల్లి	శ్రీరమణ 35 - నాగర్‌కర్నూల్
శ్రీనివాస - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	ముకుంద్ - మహబూబాబాద్	భువనేశ్వరి 70 - విజా
గీతా - నిజామాబాద్	సాయికృష్ణ - కరీంనగర్	మహేశ్వరి కాంప్లెక్స్ - భాయిపేట	పూర్ణిమ - రాయచూర్
వేణుమాల్ - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	నేషనల్ థియేటర్ - కల్వకుర్తి	కనకదుర్గ - గంగావతి
పివిఎస్ 70 - నల్గొండ	అలంకార్ - సూర్యాపేట్	BGM STUDIO RELEASE	

గుట్టుచప్పుడు కాకుండా..

- అనుమతుల్లేకుండా వరంగల్ నగరంలో బాణసంచా తయారీ
- కళ్లుగప్పి పొరుగు జిల్లాల్లోని గోదాములకు తరలింపు
- క్షేత్రస్థాయిలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ఇదే అదనుగా కొందరు వ్యాపారుల దందా
- ఆరేళ్ల నాటి ఘటనను గుర్తుచేస్తున్న స్థానికులు

వరంగల్ క్రైం, అక్టోబరు 10: దసరా, దీపావళి పండుగలతో పాటు పలు కార్యక్రమాలకు బాణసంచా వినియోగం సర్వసాధారణమైంది. గతంలో తమిళనాడు శివకాశి నుంచి బాణసంచా కొనుగోలు చేసి తీసుకొచ్చి అన్ని అనుమతులతో నగరంలో విక్రయించే వారు. సాధారణ రోజుల్లో అయితే ఒకటి రెండు షాపుల్లో మాత్రమే విక్రయాలు జరిగేవి. రానురాను ఆ పరిస్థితి మారింది. ఏకంగా వరంగల్ నగరంలోనే బాణసంచా తయారీ కేంద్రాలు వెలిశాయని, అది కూడా అనుమతుల్లేకుండా జరుగుతున్నట్టు తెలుస్తోంది. చెన్నై నుంచి ముడిసరుకు తెచ్చుకుని వరంగల్‌లో బాణాసంచా తయారు చేస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా కాశిబుగ్గ సమీపంలోని ఓ ప్రాంతంలో కొన్నేళ్లుగా బాణసంచా తయారీ కేంద్రం నిర్వహిస్తున్నారని, ఈ వ్యాపారం రుచి మరిగిన ఒకరిద్దరు వ్యక్తులు స్థానిక పోలీసులు, రాజకీయ నేతల అండతో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా జనావాసాల మధ్యే ఏర్పాటు చేశారని సమాచారం. ఈ క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే స్థానికులు, అక్కడ పనిచేసే వారి పరిస్థితేంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేయకపోవడం, వీరి వ్యాపారానికి ఎలాంటి అడ్డంకులు లేకపోవడంతో తయారీ దారులు యథేచ్ఛగా దందా సాగిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రమాదంలో 10 మంది మృతి చెందినా ఆగని దందా

ఆరేళ్ల క్రితం వరంగల్‌లోని బాణసంచా తయారీ కేంద్రంలో అగ్ని ప్రమాదం జరిగి పది మంది వరకు మృతి చెందినా నగరంలో దందా ఆగడం లేదనే ప్రచారం సాగుతోంది. దసరా ఉత్సవాలకు అడ్వాన్స్ తీసుకున్న సదరు వ్యాపారులు పెద్దఎత్తున బాణాసంచా తయారీ చేస్తున్నట్టు తెలిసింది. ఎలాంటి అనుమతులు లేకుండా గుట్టుగా తయారు చేస్తున్నట్లు సమాచారం. తయారు చేసిన సరుకు పొరుగు జిల్లాలైన జనగామ, కరీంనగర్‌లోని గోదాముల్లో నిల్వ చేస్తున్నట్లు తెలిసింది. ఇటీవల జనగామ గోదాములో జరిగిన ప్రమాదానికి సంబంధించిన సరుకు వరంగల్‌లో తయారు చేసిందనే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. యథేచ్ఛగా తయారు చేస్తున్న వ్యాపారులు వరంగల్‌లోనే కాకుండా ఉత్తర తెలంగాణ జిల్లాలకు సరఫరా చేస్తుంటారని సమాచారం. పొరుగు జిల్లాలకు సరఫరా చేసేంత సరుకు ఇక్కడ తయారు చేస్తున్నారంటే ఆ వ్యాపారం ఏ స్థాయిలో సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. కానీ ఏదైనా జరిగితే తమ పరిస్థితి ఏంటని స్థానికులు ఆరేళ్లన నాటి ఘటనను గుర్తుచేసుకుని ఆందోళన చెందుతున్నారు.



ఈ నిబంధనలు తప్పనిసరి

బాణసంచా తయారు చేయాలన్నా, విక్రయించాలన్నా పోలీసు, అగ్నిమాపక శాఖల అనుమతి తప్పనిసరి. షాపులు గ్రౌండ్ ఫ్లోర్‌లో మాత్రమే ఉండేలా చూసుకోవాలి. దేవాలయాలకు 200 మీటర్ల దూరంలో షాపులు ఉంచాలి. ఆ షాపుల సమీపంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండకూడదు. ప్రధానంగా జనావాసాలకు దూరంగా తయారీ కేంద్రాలు ఉండాలి.

అనుమతులు లేకుండా విక్రయాలు

ఇక బాణసంచా విక్రయించాలంటే పోలీసు, అగ్నిమాపక శాఖల అనుమతి తప్పనిసరి. ఇవేవీ లేకుండానే వరంగల్ నగరంలో పలుచోట్ల బాణసంచా విక్రయాలు జరుగుతున్నట్టు తెలిసింది. వరంగల్ బట్టలబజార్‌లో ఒకటి రెండు షాపులకు మాత్రమే అనుమతులుండగా, చాలా షాపుల్లో బాణసంచా విక్రయాలు సాగుతున్నట్లు సమాచారం. వరంగల్ నగరంలోని ఒక ఆలయం సమీపంలో బాణసంచా విక్రయాలు జరుపుతున్నట్టు తెలిసింది. యథేచ్ఛగా విక్రయాలు సాగుతున్నా కట్టడి చేయాల్సిన రెండు శాఖల అధికారులు కన్నెత్తి చూడరనే ఆరోపణలున్నాయి. రూ.కోట్లలో జరుగుతున్న వ్యాపారానికి సం బంధించి వ్యాపారులు ఎలాంటి బిల్లులు ఇవ్వరని, కట్టడి చేయాల్సిన అధికారులు తాయిలాలకు అలవాటు పడి వ్యాపారులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బతుకమ్మ వేడుకల్లో అపశ్రుతి

- విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి
- ప్రాణాలతో బయటపడిన మనవడు
- వరంగల్ జిల్లా అలంకానిపేటలో విషాదం

నెక్కొండ, అక్టోబరు 10: బతుకమ్మ వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. తాత, మనవడు విద్యుదాఘాతానికి గురయ్యారు. స్థానికులు అప్రమత్తమవడంతో బాలుడు సురక్షితంగా బయటపడగా, తాత మృత్యువాతపడ్డాడు. పండుగ పూట పెనువిషాదం నింపిన సంఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేటలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.

చీకటి యాకయ్య (41) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇతడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా గురువారం సద్దుల బతుకమ్మ కావడంతో బతుకమ్మ ఆడుకునేందుకు కుటుంబసభ్యులు గ్రామంలోని ఊర చేరువుకు చేరుకున్నారు. యాకయ్య భార్య, ఇద్దరు కూతుళ్లు బతుకమ్మ ఆడుకుంటుండగా, యాకయ్య పెద్ద కుమార్తె ఏడాది వయసున్న కుమారుడిని ఎత్తుకుని పక్కన ఉండి వేడుకల్ని చూస్తున్నాడు. ఇంతలో వర్షం ప్రారంభం కావడంతో తడవకుండా ఉండేందుకు వడివడిగా వెళ్తున్న క్రమంతో బతుకమ్మ వేడుకలకు అమర్చిన విద్యుత్ కాంతుల వైరు యాకయ్యకు తగిలింది. దీంతో వైరు తెగి కిందపడగా దానిపై యాకయ్య పడడంతో షాక్‌కు గురయ్యాడు. గుర్తించిన గ్రామస్థులు బాలుడిని రక్షించేందుకు యాకయ్య చేతిపై బలంగా రబ్బరు చెప్పుతో కొట్టారు. దీంతో బాలుడు ప్రమాదం నుంచి బయటపడ్డాడు. తీవ్రంగా గాయపడిన యాకయ్యను నెక్కొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకురాగా, అప్పటికే మృతి చెందాడు. అప్పటివరకు తమతో ఉన్న యాకయ్య తిరిగిరాని లోకానికి వెళ్లడంతో కుటుంబం శోకసముద్రంలో మునిగింది. మృతుడికి భార్య లలిత, ఇద్దరు కుమార్తెలు స్నేహ, రుచిత ఉన్నారు. వేడుకల్లో పాల్గొన్న యాకయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



యాకయ్య మృతదేహం

లాఠీ వదిలి.. చాక్‌పీస్ పట్టి..

- టీచర్ ఉద్యోగం సాధించిన మహిళా కానిస్టేబుల్

కాటారం, అక్టోబరు 10: ఇన్నాళ్లుగా లాఠీ చేతబట్టి శాంతిభద్రతల విధులు నిర్వర్తించిన మహిళా కానిస్టేబుల్‌కు ఉపాధ్యాయ ఉద్యోగం వచ్చింది. కాటారం పోలీస్‌స్టేషన్‌లో డబ్ల్యూపీసీగా పనిచేస్తున్న జగిత్యాల జిల్లాకు చెందిన గడిపెల్లి తేజశ్రీ ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో ప్రతిభ కనబర్చి సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ)గా ఎంపికైంది. 2020 బ్యాచ్‌లో డబ్ల్యూపీసీగా ఎంపికై ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తూ 317 జీవోలో భాగంగా భూపాలపల్లి జిల్లాకు కేటాయింపు పొందిన ఆమెకాటారం పీఎస్‌లో చేరింది. సుదూర ప్రాంతంలో పోలీస్ ఉద్యోగం చేస్తూనే సొంత మండలంలోనే ఉద్యో గం చేయాలని సంకల్పించి పట్టుదల, క్రమశిక్షణతో డీఎస్సీకి సిద్ధమైంది. 65వ ర్యాంకు సాధించి ఎస్జీటీగా ఎంపికైంది. టీచర్ ఉద్యోగం సాధించిన తేజశ్రీని పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందించారు.



తేజశ్రీ

నేడు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన

ములుగు, అక్టోబరు 10: బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాలకు మొదటి విడతలో ఈ స్కూళ్లను మంజూరు చేయగా అందులో ములుగు ఒకటి. ములుగు మండలం ఇంచర్ల పంచాయతీ పరిధి సర్వే నంబర్ 17లోని హార్టికల్చర్ నర్సరీకి చెందిన 20 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ దివాకర ఇప్పటికే కేటాయించారు. గురువారం సీఎస్ శాంతికుమారి కలెక్టర్‌తో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో స్కూల్ శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాల్సిందిగా సూచించారు.

గోదావరిలో మునిగి మత్స్యకారుడి మృతి

మహదేవపూర్, అక్టోబరు 10 : చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు గోదావరిలో నీటమునిగి మృతి చెందిన సంఘటన మండలంలోని పలుగులలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పసుల మల్లయ్య(48) బుధవారం చేపలు పట్టేందుకు గోదావరి వద్దకు వెళ్లి సాయంత్రమైనా తిరిగి రాలేదు. దీంతో బంధువులు, కుటుంబసభ్యులు గోదావరి తీర ప్రాంతంలో వెతకగా గురువారం మల్లయ్య మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య అమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కాళేశ్వరం ఎస్సై చక్రపాణి తెలిపారు. మృతుడికి కూతురు, కుమారుడు ఉన్నారు.



మల్లయ్య మృతదేహం

రతన్‌టాటా సేవలు మరువలేనివి

- ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య

కేయూ క్యాంపస్, అక్టోబరు 10 : వ్యాపార రంగంలో రాణిస్తూనే పేద వర్గాలకు రతన్ టాటా సేవలన్ని మరువలేనివని కేయూ ఫార్మసీ విభాగం డీన్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య కొనియాడారు. గురువారం కేయూ హాస్టల్ ఆఫీస్‌లో రతన్ టాటా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రతన్ టాటా వ్యాపారంలో వచ్చిన లాభాల్లో 60 శాతం జాతీయం చేశారని వివరించారు. యువత రతన్‌టాటాను ఆదర్శంగా తీసుకుని ఎదగాలని పిలుపునిచ్చారు. భారతీయుల గుండెల్లో చెరగాని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త-నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శంగా రతన్ టాటా నిలుచారని కొనియాడారు.

దేశం సంకట స్థితిలో ఉన్న సమయంలో రతన్ టాటా ఆపన్న హస్తం అందించారని గాదె సమ్మయ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో కేయూ హాస్టల్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్‌పీ రాజ్‌కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా తగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను అక్టోబర్ 21, 2024న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
220005000952	[illegible] లక్ష్మీ
శాఖ పేరు: [illegible]	
069505011590	[illegible]
069505012201	[illegible]
శాఖ పేరు: [illegible]	
222605001039	[illegible]
శాఖ పేరు: [illegible]	
395505004469	[illegible]
395505005745	[illegible]
శాఖ పేరు: [illegible]	
376905006082	[illegible]
శాఖ పేరు: [illegible]	
221805001354	చింతకుంట రావలి వెంకటయ్య
శాఖ పేరు: గద్వాల్	
092005011134	[illegible]
శాఖ పేరు: [illegible]	
774105000972	దండంరాజు కార్తీక్
శాఖ పేరు: [illegible]	
222905000761	నీల వెంకటేశం
222905000748	[illegible] శ్రీకాంత్
శాఖ పేరు: [illegible]	
179305007311	వేముల వెంకటేశం గౌడ్
179305007445	వేముల వెంకటేశం గౌడ్
179305006628	భాస్కరరాయుణి వంశీ కృష్ణ
శాఖ పేరు: [illegible]	
221905000592	[illegible]
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362905006112	వేముగంటి శ్రీనివాస్
శాఖ పేరు: [illegible]	
431405004508	కోలగిరి లక్ష్మణ చారీ
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
437405000662	బి విష్ణుసాగర్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్ - [illegible] ఫామ్ రోడ్	
483405000056	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ [illegible]	
775405000154	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]-2	
492705000043	బొట్టుపెల్లి రాజేందర్
శాఖ పేరు: హైదరాబాద్-కూకట్ పల్లి మెయిన్ రోడ్	
416605001061	అనిల్ కుమార్ [illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-చందానగర్	
058805007001	[illegible] సత్యనారాయణ
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024205008443	[illegible] కృష్ణ
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
006905015759	రాకేష్ కుమార్ నీలం
శాఖ పేరు: హైదరాబాద్- హయత్‌నగర్	
238405001651	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- [illegible]	
333305000813	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
231905000944	శ్రీనివాసరావు బండారు
231905001040	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- శేరిలింగంపల్లి	
131705002976	[illegible]
శాఖ పేరు: [illegible]	
439605000873	[illegible]
శాఖ పేరు: [illegible] ఆంధ్రప్రదేశ్	
351405009649	[illegible]
శాఖ పేరు: జగిత్యాల	
280805008261	చంద్రయ్య [illegible]
280805006550	[illegible]
280805009006	[illegible]
శాఖ పేరు: [illegible]	
070305015010	[illegible]
070305017175	[illegible]
శాఖ పేరు: [illegible]	
069605018881	[illegible]
శాఖ పేరు: [illegible]	
220505000656	[illegible] శ్రీనివాస్
శాఖ పేరు: ఖమ్మం	
068405006775	[illegible]
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130805006276	[illegible]
శాఖ పేరు: కోదాడ, తెలంగాణ	
363305003853	[illegible] కృష్ణ
363305004197	[illegible] రెడ్డి
శాఖ పేరు: [illegible]	
222205001351	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి, [illegible]	
277705002829	[illegible]
శాఖ పేరు: [illegible]	
180505003250	[illegible]
180505003001	[illegible]
180505003373	[illegible]

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
068905031975	[illegible]
శాఖ పేరు: [illegible]	
069005024524	[illegible]
శాఖ పేరు: [illegible]	
280605008187	[illegible]
శాఖ పేరు: [illegible]	
220805001757	[illegible]
శాఖ పేరు: [illegible]	
377705006439	[illegible]
377705005509	[illegible]
శాఖ పేరు: [illegible]	
153305011632	[illegible]
153305014072	[illegible]
శాఖ పేరు: [illegible]	
653105007731	[illegible]
శాఖ పేరు: [illegible]	
749205001873	[illegible]
శాఖ పేరు: [illegible]	
068305013272	[illegible]
068305015339	[illegible]
శాఖ పేరు: [illegible]	
131605003027	[illegible]
శాఖ పేరు: సిద్దిపేట	
069105013286	[illegible]
069105021483	[illegible]
శాఖ పేరు: [illegible], తెలంగాణ	
363205007728	[illegible]
శాఖ పేరు: [illegible]	
280705008695	[illegible]
శాఖ పేరు: [illegible]	
132005003026	[illegible] కుమార్ [illegible]
శాఖ పేరు: [illegible]	
395805003451	[illegible]
శాఖ పేరు: [illegible]	
131105023446	[illegible]
శాఖ పేరు: వరంగల్	
020105011870	[illegible]
020105012618	[illegible]
శాఖ పేరు: వరంగల్-[illegible]	
092205008181	[illegible]
శాఖ పేరు: [illegible]	
083605016269	[illegible]
శాఖ పేరు: [illegible]	
307305001280	[illegible]
307305001336	[illegible]
శాఖ పేరు: [illegible]	
306505000925	[illegible]
శాఖ పేరు: [illegible]	
270705001566	[illegible]

తేది:11.10.2024
ప్రదేశము : మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, నిర్మల్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), ఖమ్మం, నాగర్‌కర్నూల్, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్, రంగారెడ్డి

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



జయశంకర్ భూపాలపల్లి 10 ములుగు

శుక్రవారం 11 అక్టోబరు 2024

ఉయ్యాలో..

పల్లెలన్నీ పూలసింగిడులై మురిసిపోయాయి. బతుకమ్మ వేడుకలు ములుగు జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల గౌరమ్మ పండుగలో చివరిదైన సద్దుల వేడుకను ఆడబిడ్డలు వైభవంగా జరుపుకున్నారు. చెరువులు, కుంటలు, దేవాలయాలు, మైదానాల్లో వందలాదిగా గుమికూడి ఆడిపాడారు. ఉదయం నుంచే ఇంటింటా పండగ సందడి నెలకొంది. ఇష్టదైవాలకు పూజలు చేసిన తర్వాత బతుకమ్మలను పేర్చి పసుపు గౌరమ్మను ప్రతిష్ఠించారు. నైవేద్యం సమర్పించి మొక్కుకున్నారు. సాయంత్రం పట్టుబట్టలు ధరించి బతుకమ్మలతో ఆటకు బయల్దేరారు. ఊరేగింపుగా చేరుకుని ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి 'పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా..' అంటూ సాగనంపారు. సత్తుపిండి ఫలహారాన్ని ఇచ్చి పుచ్చుకొని ఇళ్లకు తిరుగు పయనమయ్యారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



ములుగు సమీపంలోని తోపుకుంట వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మంగపేటలో బతుకమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నేతలు



తెలుగు భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు





వాజేడులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ములుగు తోపుకుంట వద్ద బతుకమ్మలతో మహిళలు



ఏటూరునాగారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వెంకటాపూర్(రామప్ప)లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ములుగు తోపుకుంటలో బతుకమ్మల నిమజ్జనం

బీఆర్‌బీ వ్యవహారంపై కలెక్టర్ సీరియస్!

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 10: బాలరక్షా భవన్‌లో తప్పుడు పత్రాలతో ఉద్యోగాలు పొందిన వ్యవహారంపై కలెక్టర్ రాహుల్ శర్మ సీరియస్ అయినట్లు సమాచారం. 'ఆంధ్రజ్యోతి'లో గురువారం కథనం ప్రచురితం కాగా ఈ అక్రమాలపై ఆరా తీసినట్టు తెలిసింది. అక్రమార్గాన ఉద్యోగం పొందిన వారి సర్వీసు రెన్యూవన్స్‌ను, పెండింగ్ వేతనాలను ఆపేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు సమాచారం. ఈ విషయంలో డీడ బ్ల్యూవోపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. అయితే.. డీడబ్ల్యూవో గురువారం విధులకు హాజరు కాలేదు. రాలేదు. దీంతో కలెక్టర్ ఆయనకు ఫోన్ చేసి బీఆర్‌బీ వ్యవహారంపై చర్చించినట్లు తెలిసింది. రెండు రోజుల పాటు డీబ్ల్యూవో సెలవుపై వెళ్లినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

'రావణవధ'కు రండి..

కలెక్టర్ దివాకరకు ధర్మజాగరణ సమితి ఆహ్వానం



కలెక్టర్‌కు ఆహ్వానపత్రం అందజేస్తున్న ధర్మజాగరణ సమితి సభ్యులు

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 10: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ములుగులో ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 12న నిర్వహించనున్న రావణాసుర వధ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు కలెక్టర్ టీఎస్.దివాకరకు గురువారం ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా ఎస్పీ శబరీశ్, డీఎస్పీ రవీందర్, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్‌కు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్, సభ్యులు చల్లూరి మహేందర్, గందె రాజు, గుగ్గిళ్ల సృజన్, అనుముల సురేష్, ఎల్కతుర్తి శ్రీహరి, మాదరి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక రోగులను గుర్తించాలి

డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 10: ఆధునిక ప్రపంచంలో ఈమధ్య మానసిక ఆరోగ్య సమస్యలు ఎక్కువవుతున్నాయని, అలాంటి వారిని గుర్తించి తొలిదశలోనే చికిత్స అందించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. ములుగులోని ఏరియా వైద్యశాలలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మానసిక రోగుల్లో ముభావంగా ఉండడం, ఎక్కువగా నిద్రపోవడం, ఆల్కహాల్, మత్తు పదార్థాలకు బానిస కావడం, అనుకోకుండా కోపాన్ని ప్రదర్శించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. ఒకరి భావాలను మరొకరితో పంచుకోవడం, శారీరక శ్రమ చేయడం, యోగా, మెడిటేషన్ చేయడం, మంచి ఆహారం తీసుకోవడం వల్ల మానసిక ఒత్తిడి నుంచి విముక్తి పొందుతారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ పవన్‌కుమార్, సైక్రియాసిస్ట్ నమ్రత, స్టాఫ్ నర్సులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

టార్చ్ ర్యాలీని విజయవంతం చేయండి

ములుగు కలెక్టరేట్, అక్టోబరు 10: ములుగు జిల్లా కేంద్రంలో ఈనెల 14న నిర్వహించే టార్చ్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా క్రీడల అధికారి తుల రవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. ర్యాలీలో భాగంగా ములుగు జిల్లాకు వస్తున్న బృందంలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారని, వారికి స్వాగతం పలుకుతూ క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పోలీస్‌శాఖ సిబ్బంది, యువజన నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పేర్కొన్నారు.

ప్రకృతి పూజ బతుకమ్మ

స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు, అక్టోబరు 10: మానవాళి మనుగడకు మూలాధారమైన ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెరువులు, కుంటలే పల్లెలకు జీవనాధారమని, వర్షాలు సమృద్ధిగా కురిసి, నిండా నీటితో వ్యవసాయానికి సాగునీరందించి చేయూతనిచ్చే నీటి ఆవాసాలకు కృతజ్ఞత తెలిపే సంస్కృతి తెలంగాణకు ప్రత్యేకమైందని తెలిపారు. సంస్కృతితోపాటు ఆరోగ్యం, ఆధ్యాత్మికం సమ్మిళితమైన బతుకమ్మ పండుగను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించిన సీతక్క మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.



రతన్ టాటాకు ఘన నివాళి

మహదేవపూర్, అక్టోబరు 9 : ప్రఖ్యాత వ్యాపార, సామాజికవేత్త రతన్ టాటా మృతి పట్ల మండల కేంద్రంలోని అన్ని పార్టీల నాయకులు, వ్యాపారులు, యువకులు గురువారం సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.



ఐటీడీఏ డీడీపై చర్యలు తీసుకోవాలి : ఉపాధ్యాయ జేఏసీ

మంగపేట, అక్టోబరు 10: గిరిజన విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ఐటీడీఏ డీడీపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ గొప్ప సమ్మారావు డిమాండ్ చేశారు. పొదెం కృష్ణప్రసాద్ అధ్యక్షతన మండల కేంద్రంలో గురువారం జరిగిన ఉపాధ్యాయ సంఘాల జేఏసీ సమావేశంలో సమ్మారావు మాట్లాడారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల్లో భాగంగా కేడర్ వారీగా స్కూల్ అసిస్టెంట్ల క్లియర్ వెకేన్సీ చూపించినప్పటికీ వెబ్ ఆప్షన్ సమయంలో ఆ పోస్టులను బ్లాక్ చేయడం వల్ల సీనియర్ ఉపాధ్యాయులకు ఆ ఖాళీలను ఎంపిక చేసుకొనే అవకాశం దక్కలేదని అన్నారు. దీనిపై పలుమార్లు వినతులు అందజేసినా ఐటీడీఏ డీడీ పోచం నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఆయన వైఖరి వల్ల జూనియర్లకు పదోన్నతి కల్పించి సీనియర్లకు నష్ట కలిగిందన్నారు. నిబంధనల ప్రకారం పదోన్నతుల్లో 30:70 నిష్పత్తిలో కల్పించకుండా ఒక సబ్జెక్టులో మూడు పోస్టులు ఖాళీగా ఉంటే ఒక్కటే ఇచ్చి, రెండు పోస్టులను పక్కనబెట్టారని విమర్శించారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు మైపతి సంతోష్, అజ్మీరా రాజు, పొదెం సమ్మయ్య, జబ్బ రవి, ములుకాల వెంకటస్వామి, కొండా చెంచయ్య, బానోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

- ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఉపాధ్యాయ సంఘాల జేఏసీ, ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ), ఆదివాసీ నవ నిర్మాణ సేవ సంఘం, ఆదివాసీ సంక్షేమ పరిషత్, తెలంగాణ గిరిజన సంఘం, గోండ్వాన పరిషత్ నాయకులు సమావేశమయ్యారు. ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆదివాసీ విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయ, ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. జిల్లా యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రాక్టర్ ట్రాలీ చోరీ కేసులో ఒకరి అరెస్టు

మొగుళ్లపల్లి, అక్టోబరు 10: ట్రాక్టర్ ట్రాలీని చోరీ చేసిన కేసులో ఓ వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు చిట్యాల సీఐ మల్లేష్ తెలిపారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఎస్సై అశోక్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. ఈఏడాది ఫిబ్రవరి 2న మండలంలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయభూమి దగ్గర ఉన్న ట్రాక్టర్ ట్రాలీ చోరీకి గురైందని అన్నారు. అదేరోజు బాధిత రైతు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. గురువారం కొర్కిశాల గ్రామశివారులో ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బద్దంపల్లి గ్రామానికి చెందిన యాలం చిరంజీవి ట్రాక్టర్ ట్రాలీతో కలిపించాడన్నారు. ట్రాలీని తనిఖీ చేయగా ఎలాంటి వాహన పత్రాలు లేకపోవడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించామని అన్నారు. గణేష్‌పల్లిలో ట్రాక్టర్ ట్రాలీని దొంగిలించినట్లు చిరంజీవి ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ ట్రాలీ విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని అన్నారు.

పదో తరగతి ఉత్తీర్ణతతో పోలీసు ఉద్యోగాలు

కాటారం, అక్టోబరు10: పదో తరగతి ఉత్తీర్ణతతోనే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైందని, యువత దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం డీఎస్పీ మాట్లాడారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులకు కాటారం పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఎస్పీ కిరణ్‌ఖరే ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయిస్తున్నామని తెలిపారు. సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్, ఎస్ఎస్‌బీ, ఎన్ఐఏ, ఐటీబీపీ, అస్సాం రైఫిల్స్, కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ)లతో కూడిన 39,481 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదలైందన్నారు. 18-23 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు ఐదు, ఓబీసీలకు మూడేళ్ల వయస్సు సడలింపు ఉం టుం దన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకొనేందుకు ఈ నెల 14 వరకు గడువు ఉందని, ఫీజు చెల్లింపునకు 15 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆధార్, కులం, పుట్టిన తేదీ ధ్రువీకరణ, పదో తరగతి మెమో, సెల్ నెంబర్, కలర్ పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోతో డీఎస్పీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED

★ ప్రముఖ ISO సర్టిఫికెట్ గల కంపెనీలో పని చేయుటకు మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ స్త్రీలు/పురుషులు కావాలెను. ప్రతి నెల లక్ష ఇన్‌కం VRS రిటైర్మెంట్ వారికి కూడా ప్రాధాన్యత. సంప్రదించండి 9866137009

AJW-199112

WANTED

★ గత 10 సం॥లుగా నగరంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాచ్‌మెన్-క్లీనర్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. (నివాస వసతి కలదు) మగవారికి బైక్ డ్రైవింగ్ వచ్చి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. అడ్రస్ : VJL IT AUGMENTS PVT.,LTD. సంతోషిమాత గుడి వెనుక, హంటర్ రోడ్, వరంగల్. సెల్ : 9849404363

AJW-199371

హేము బ్యూటీపార్లర్ & బోటిక్

★ పార్లర్‌లో పనిచేయుటకు బ్యూటీషియన్ కావలెను. బోటిక్‌లో పనిచేయుటకు కటింగ్ & స్టిచింగ్ మాస్టర్స్ కావలెను. NGO's Colony, HNK సం॥ప్ర॥ 9182900512, 8919895102.

AJW-188300

అమ్మబడును

★ దామెర(మం) ఒగ్లాపూర్(గ్రా)లో దేశవాలి గొర్రె పోతులు, గొర్లు కలవు. గ్రామంలో కాపరిచే పెంచబడినవి. గొర్రెపోతు లైవ్ 1కేజీ 460/-, గొర్రె(ఆడది) లైవ్ 1కేజీ 400/- సంప్ర:- 9030241156, 9121604262

AJM-12174

HOUSE FOR SALE

★ కాకతీయ యూనివర్సిటీకి దగ్గర్లో, Jio Points కి సమీపంలో నార్త్ ఈస్ట్ ఫేసింగ్‌లో గల G+1 ఇల్లు (221 Sq.Yards.) అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 8985947319

AJW-199331

DUPLEX HOUSE FOR SALE

★ Hanamkonda, Gopalpur, Komatipally దగ్గర 111 sft, Duplex House (3BHK),Car Parking, E/F, 30 Feet Double Road for Sale. Cell : 6305881637, 6305661069.

AJW-199369

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199320

CHANGE OF NAME

★ I, JAVERIA SHARENE W/o. MOHAMMED RAHEEM KHAN H.No: 24-3-287,FCI Colony,julywada, Hanumakonda Town & Dist-506001. T.S. I Have Changed my Name from JAVERIA SHARENE to JAVERIA SHIREEN

AJW-5744

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013 8978510273

వరంగల్ 9985406150 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232

3+2 స్కీం కలదు





సామాజిక ఆర్థిక దృక్పథం పుస్తక ఆవిష్కరణ



ఆర్థిక దృక్పథం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

భూపాలపల్లి కలెక్టరేట్, అక్టోబరు 10: తెలంగాణ సామాజిక ఆర్థిక దృక్పథం 2024 పుస్తకాన్ని కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాల్లో తెలంగాణ ఎలా పురోగమి స్తోందో ఈ పుస్తకం తెలియజేస్తుందని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమా నికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఇందులో పొందుపర్చినట్లు పేర్కొ న్నారు. వ్యవసాయం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫార్మాస్యూటికల్స్‌తోపాటు విభిన్న రంగాల్లో రాష్ట్రాభివృద్ధి వంటి అంశాలతో ఈ పుస్తకాన్ని రూపొందించినట్టు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడే అభ్యర్థులకు ఇదెంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సీపీవో బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ ఖరే



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ

మహాముత్తారం, అక్టోబరు 10: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే గురువారం సందర్శించారు. రికార్డులను తనిఖీ చేయడం తోపాటు పోలీస్‌స్టేషన్ పరిస రాలను, భద్రత పరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలిం చారు. మావోయిస్టుల కదలి కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సాంకేతిక వృత్తి నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని సూచించారు. గంజాయి, పేకాటపై ఉక్కుపాదం మోపాలని, ఠాణాకు వచ్చిన కేసులను త్వరగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. ఆయన వెంట కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, ఎస్సై మహేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో కారుణ్య నియామకాలు

కాకతీయఖని, అక్టోబరు 10: సింగరేణిలో మరో ఆరుగురి కారుణ్య నియామకాలు జరిగాయి. వారికి భూపాలపల్లి ఏరియా జీఎం హబీబ్ హుస్సేన్ అపాయింట్ ఆర్డర్ కాపీలను గురువారం అందజేశారు. తండ్రి ఉద్యోగంలోకి చేరుతున్న యువత కష్ట పడి పనిచేసి సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. శ్రద్ధతో చేస్తేనే ఆ పనికి సార్థకత ఉంటుందన్నారు. డ్యూటీలు సక్రమంగా చేస్తేనే కుటుంబ బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కవీంద్ర, మారుతి, రాజు, క్రాంతి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌బీ వ్యవహారంపై కలెక్టర్ సీరియస్!

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 10: బాలరక్షా భవ న్‌లో తప్పుడు పత్రాలతో ఉద్యోగాలు పొందిన వ్యవ హారంపై కలెక్టర్ రాహుల్ శర్మ సీరియస్ అయినట్లు సమా చారం. 'ఆంధ్రజ్యోతి'లో గురు వారం కథనం ప్రచురితం కాగా ఈ అక్రమాలపై ఆరా తీసినట్టు తెలిసింది. అక్రమా ర్గాన ఉద్యోగం పొందిన వారి సర్వీసు రెన్యూవన్స్‌ను, పెం డింగ్ వేతనాలను ఆపేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు సమాచారం. ఈ విషయంలో డీడబ్ల్యూవోపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసిన ట్టు తెలిసింది. అయితే.. డీడ బ్ల్యూవో గురువారం విధులకు హాజరు కాలేదు. రాలేదు. దీంతో కలెక్టర్ ఆయనకు ఫోన్ చేసి బీఆర్‌బీ వ్యవహారంపై చర్చించి నట్లు తెలిసింది. రెండు రోజుల పాటు డీబ్ల్యూవో సెలవుపై వెళ్లినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి.



భూపాలపల్లిలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి అంబేద్కర్ మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కాటారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ..



రేగొండలోని వేణుగోపాలస్వామి ఆలయం వద్ద..



భూపాలపల్లిలో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

పోయిరా బతుకమ్మ ఉయ్యాలో..

'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.... బంగారు బతుకమ్మ ఉయ్యాలో...' 'ఒక్కేసి పువ్వేసి చందమామ... ఒక్క జామయ్యే చందమా మ...' 'పోయిరా బతుకమ్మ ఉయ్యాలో... మమ్మల్ని చల్లంగ చూడు ఉయ్యాలో...' అంటూ మహిళలు బతుకమ్మను ఆడిపాడారు. భూపా లపల్లి జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మలను గోదావరితోపాటు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

\- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్



భూపాలపల్లిలో బతుకమ్మలతో కనులు



చిట్యాలలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తీజ్ వేడుకల్లో ఎమ్మెల్యే



తీజ్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే సత్యనారాయణరావు

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 10: భూపా లపల్లి మండలంలోని కమలాపూర్, గొల్లబుద్దారం గ్రా మాల్లో గురువారం జరిగిన తీజ్ వేడుకలకు భూపా లపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్థులు ఎమ్మె ల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆయన వెంట పలు వురు కాంగ్రెస్ నేతలు, లంబాడీ కులస్థులు ఉన్నారు.

రతన్ టాటాకు ఘన నివాళి

మహదేవపూర్, అక్టోబరు 9 : ప్రఖ్యాత వ్యాపార, సామాజికవేత్త రతన్ టాటా మృతి పట్ల మండల కేంద్రంలోని అన్ని పార్టీల నాయ కులు, వ్యాపారులు, యువకులు గురువారం సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.





'బడా ఖనా' ఇప్పుడొద్దు: ఏఐటీయూసీ

కాకతీయఖని, అక్టోబర్ 10: సింగరేణి యాజమాన్యం కార్మికుల కోసం ఏర్పాటు చేస్తున్న బడాఖాన (కార్మికులకు గనుల వద్ద అన్నం పెట్టడం)కు ఇది సమయం కాదని, ఆ కార్యక్రమాన్ని ఇప్పుడు నిర్వహించొద్దని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా డారు. గనులు, డిపార్టుమెంట్లలో సింగరేణి సంస్థ స్థితిగతులను కార్మి కులకు వివరించేందుకు ఈ నెల 11న బడాఖాన కార్యక్రమాన్ని నిర్వ హించాలని యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. అయితే.. దసరా పండగ సందర్భంగా ఉద్యోగులు ఎక్కువ శాతం విధులకు హాజరుకారు కాబట్టి ఆర్వాత ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని యాజ మాన్యాన్ని కోరారు. కార్మికులకు భోజనాలు పెట్టడం కన్నా ఏదైనా గిఫ్ట్ ఇస్తే బాగుంటుందని సూచించారు. కార్మికులకు సంస్థ స్థితి గతులను గురించి తెలపడం మంచి నిర్ణయమన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందన్నారు. బదిలీలు, డిప్యూటేషన్, క్వార్టర్ల కేటాయింపు తదితర విషయాలను ప్రభుత్వం సింగరేణికే వదిలి పెట్టాలన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, రామ్‌చందర్, అస్లం, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

కృష్ణకాలనీ (భూపాలపల్లి), అక్టోబరు 10: భూపా లపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్ నగర్‌లో డాగ్ స్క్వాడ్ బృందం గురువారం ఆకస్మిక తనిఖీలు చేప ట్టింది. కలెక్టరేట్ పరిస రాలతో పాటు అందులోని పలు విభాగాల గదులను ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు ఆర్ఐ కిరణ్ నేతృత్వంలో సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేశారు. నార్కో టిక్ డ్రగ్స్, గంజాయి కట్టడిలో భాగంగా ఈ తనిఖీలు జరిపి నట్లు తెలిసింది. ఈ తనిఖీల్లో డాగ్‌స్క్వాడ్ బృందం కానిస్టేబుళ్లు సాంబయ్య, మహేష్, భూమార్క్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ చోరీ కేసులో ఒకరి అరెస్టు

మొగుళ్లపల్లి, అక్టోబరు 10: ట్రాక్టర్ ట్రాలీని చోరీ చేసిన కేసులో ఓ వ్యక్తిని గురువారం అరెస్టు చేసినట్లు చిట్యాల సీఐ మల్లేష్ తెలిపారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన ఎస్సై అశోక్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. ఈఏడాది ఫిబ్రవరి 2న మండలంలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయభూమి దగ్గర ఉన్న ట్రాక్టర్ ట్రాలీ చోరీకి గురైందని అన్నారు. అదేరోజు బాధిత రైతు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. గురువారం కొర్కిశాల గ్రామశివారులో ఎస్సై అశోక్ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బద్దంపల్లి గ్రామానికి చెందిన యాలం చిరంజీవి ట్రాక్టర్ ట్రాలీతో కలిపించాడన్నారు. ట్రాలీని తనిఖీ చేయగా ఎలాంటి వాహన పత్రాలు లేకపోవడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించామని అన్నారు. గణేష్‌పల్లిలో ట్రాక్టర్ ట్రాలీని దొంగిలించినట్లు చిరంజీవి ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ ట్రాలీ విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని అన్నారు.

పదో తరగతి ఉత్తీర్ణతతో పోలీసు ఉద్యోగాలు

కాటారం, అక్టోబరు10: పదో తరగతి ఉత్తీర్ణతతోనే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (సీఏపీఎఫ్) కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైందని, యువత దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం డీఎస్పీ మాట్లాడారు. ఆసక్తిగల నిరుద్యోగ యువతీ, యువకులకు కాటారం పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఎస్పీ కిరణ్‌ఖరే ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయిస్తున్నామని తెలిపారు. సీఆర్‌పీఎఫ్, సీఐఎస్‌ఎఫ్, బీఎస్‌ఎఫ్, ఎస్‌ఎస్‌బీ, ఎన్‌ఐఏ, ఐటీబీపీ, అస్సాం రైఫిల్స్, కానిస్టేబుల్ (జనరల్ డ్యూటీ)లతో కూడిన 39,481 ఖాళీలకు నోటిఫికేషన్ విడుదలైందన్నారు. 18-23 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు ఐదు, ఓబీసీలకు మూడేళ్ల వయస్సు సడలింపు ఉం టుం దన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకొనేందుకు ఈ నెల 14 వరకు గడువు ఉందని, ఫీజు చెల్లిం ఎనకు 15 వరకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఆధార్, కులం, పుట్టిన తేదీ ధ్రువీకరణ, పదో తరగతి మెమో, సెల్ నెంబర్, కలర్ పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోతో డీఎస్పీ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED

★ ప్రముఖ ISO సర్టిఫికేట్ గల కంపెనీలో పని చేయుటకు మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ స్త్రీలు/పురుషులు కావలెను. ప్రతి నెల లక్ష ఫైకు VRS రిటైర్మెంట్ వారికి కూడా ప్రాధాన్యత. సం॥ప్ర॥ 9866137009

AJW-199112

WANTED

★ గత 10 సం॥లుగా నగరంలో ఉన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలో వాచ్‌మెన్-క్లీనర్‌గా పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. (నివాస వసతి కలదు) మగవారికి బైక్ డ్రైవింగ్ వచ్చి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను. అడ్రస్ : VJL IT AUGMENTS PVT.,LTD. సంతోషిమాత గుడి వెనుక, హంటర్ రోడ్, వరంగల్. సెల్ : 9849404363

AJW-199071

హేము బ్యూటిపార్లర్ & బోటిక్

★ పార్లర్‌లో పనిచేయుటకు బ్యూటీషియన్ కావలెను. బోటిక్‌లో పనిచేయుటకు కటింగ్ & స్టిచింగ్ మాస్టర్స్ కావలెను. NGO's Colony, HNK సం॥ప్ర॥ 9182900512, 8919895102.

AJW-188300

అమ్మబడును

★ దామెర(మం) ఒగ్లాపూర్(గ్రా)లో దేశవాలి గొర్రె పోతులు, గొర్ల కలవు. గ్రామంలో కాపిచే పెంచబడినవి. గొర్రెపోతు లైవ్ 1కేజీ 460/-, గొర్రె(ఆడది) లైవ్ 1కేజీ 400/- సం॥ప్ర॥- 9030241156, 9121604262

AJM-12174

HOUSE FOR SALE

★ కాకతీయ యూనివర్సిటీకి దగ్గర్లో, Jio Points కి సమీపంలో నార్త్ ఈస్ట్ ఫేసింగ్‌లో గల G+1 ఇల్లు (221 Sq.Yards.) అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 8985947319

AJW-199331

DUPLEX HOUSE FOR SALE

★ Hanamkonda, Gopalpur, Komatipally దగ్గర 111 sft, Duplex House (3BHK),Car Parking, E/F, 30 Feet Double Road for Sale. Cell : 6305881637, 6305661069.

AJW-199369

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.

AJW-199320

CHANGE OF NAME

★ I, JAVERIA SHARENE W/o. MOHAMMED RAHEEM KHAN H.No: 24-3-287,FCI Colony,julywada, Hanumakonda Town & Dist-506001, T.S. I Have Changed my Name from JAVERIA SHARENE to JAVERIA SHIREEN

AJW-5744

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ 9985400013, 8978510273

వరంగల్ 9985406150, 9985408173

జనగామ 9866431354

మహబూబాబాద్ 9985418040

తొర్రూర్ 9985418040

నర్సంపేట 9985418040

భూపాలపల్లి 9985401232

పరకాల 9985401232

3+2 స్కీం కలదు

